మల్యాల: ఎన్ఎస్వీ పాఠశాలలో శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో ఉన్న చిన్నారులతో పాఠశాల చైర్మన్ నరేందర్‌రెడ్డి

జగిత్యాల: పట్టణంలో శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు

విద్యాసంస్థల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

జగిత్యాల/జగిత్యాల రూరల్/మల్లాపూర్/మారుతీనగర్/రాయికల్/ మల్యాల/సారంగాపూర్/కోరుట్ల/కథలాపూర్/కొడిమ్యాల/వెల్గటూర్, ఆగస్టు 24: జిల్లా కేంద్రంలోని కృష్ణానగర్, శివవీధిలోని అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాలల్లో శనివారం ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. తపోవన్ హైస్కూల్లో నిర్వహించిన వేడుకల్లో కరస్పాండెంట్ అనుమల్ల శ్యామ్, ప్రిన్సిపాల్ శ్వేత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉట్టి కొట్టే వేడుకలు నిర్వహించగా, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శివాజీనగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామేశ్వర్, ఉపాధ్యాయులు పరశురాములు, స్నేహ, విద్యార్థులు పాల్గొన్నారు. రాయికల్ పట్టణంలోని ప్రగతి, విశ్వశాంతి పాఠశాలలు, విస్‌డమ్ కిడ్స్ ప్లే స్కూల్, ఇటి క్యాల జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు పాల్గొన్నారు. వెల్గటూర్, ఎండపల్లి మండలాల్లోని శ్రీచైతన్య, అక్షర హైస్కూల్, కొడిమ్యాల మండలం తిర్మలాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఉట్టి కొట్టే వేడుకలు నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తిర్మలాపూర్‌లో జ్యోష్టాదేవి, దేవరాజం, ఐలయ్య, నాగరాజు, స్వాతి, ఆదిరెడ్డి, బాలరాజు పాల్గొన్నారు. సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని పాఠశాలల్లో నిర్వహించిన వేడుకల్లో కరస్పాండెట్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలోని లిటిల్ జీనియస్, లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల నిర్వాహకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మల్యాల ఎక్స్‌రోడ్ చౌరస్తాలోని ఎన్ఎస్వీ (అల్ఫోర్స్) పాఠశాలలో నిర్వహించి కృష్ణాష్టమి వేడుకలను చైర్మన్ నరేందర్‌రెడ్డి ప్రారంభించారు. వేడుకల్లో ప్రిన్సిపాల్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. కథలాపూర్ మండలం బొమ్మెన, చింతకుంటలోని ప్రభుత్వ పాఠశాలల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో సందడి చేశారు. హెచ్ఎం రవి, ఉపాధ్యాయులు సాయిరెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

జగిత్యాల రూరల్, ఆగస్టు 24: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మాతాశిశు సంరక్షణ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి సూచించారు. తాటిపల్లి గ్రామంలో శనివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామస్తులకు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. దోమతెరలు వాడాలని, డెంగ్యూ, మలేరియా రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు పాడి యూనిట్లు

కథలాపూర్, ఆగస్టు 24: రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి పథకం కింద మహిళలకు పాడి యూనిట్లను పంపిణీ చేస్తున్నదని సెర్ప్ వ్యవసాయ విభాగం డీపీఎం వెంకటేశ్ తెలిపారు. కథలాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మహిళ శక్తి పథకం యూనిట్లపై మహిళా సంఘాల ప్రతినిధులకు అవగాహన కల్పించారు. సమావేశంలో ఏపీఎం హుస్సేన్, నరహరి, సీసీలు అంజయ్య, విజయనిర్మల, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాలటౌన్: డీసీవోకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సహకార సంఘాల ఫోరం సభ్యులు

డీసీవోను కలిసిన సహకార సంఘాల ఫోరం సభ్యులు

జగిత్యాల టౌన్/జగిత్యాల రూరల్, ఆగస్టు 24: జిల్లా కేంద్రంలోని సహకార కార్యాలయంలో డీసీవోగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన మనోజ్‌కుమార్‌ను శనివారం జిల్లా సహకార సంఘాల ఫోరం సభ్యులు, సహకార ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో జగిత్యాల, కల్లెడ, జైన, నంచర్ల, చందోలి సహకార సంఘాల అధ్యక్షులు పత్తిరెడ్డి మహిపాల్‌రెడ్డి, సందీప్ రావు, నరేశ్, వేణుగోపాల్, వెంకట మాధవ రావు, సహకార ఉద్యోగులు తిరుపతి, వేణు, పవన్‌కుమార్, ఉపేందర్ రావు, సహకార సంఘాల కార్యదర్శులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల టౌన్, ఆగస్టు 24: జిల్లా కేంద్రంలోని లోకమాత పోచమ్మ ఆలయంలో లోక కల్యాణార్థం నిర్వహించే ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను శనివారం ఆర్డీవో మధుసూదన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు గాజుల రాజేందర్, నాగమల్ల మనోహర్, గాజోజి రాజగోపాలాచారి, రాఘవాచారి, రేపల్లె హరికృష్ణ, జనగామ గంగాధర్, వడ్లూరి హరి, సత్యజిత్, ఆలయ పూజారి చరణ్ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ ఆత్మహత్య

గొల్లపల్లి, ఆగస్టు 24: వెనుగుమట్ల గ్రామానికి చెందిన పొన్నం వెంకటేశ్ (28) ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ సతీశ్ తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటేశ్ వ్యవసాయంతో పాటు ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కాగా, రెండు నెలల క్రితం పూర్తిగా నెలలు నిండని కూతురు జన్మించింది. చిన్నారి చికిత్స కోసం సుమారు రూ. 4 లక్షలు ఖర్చు చేశాడు. అయినప్పటికీ పాప ఆరోగ్యం బాగా లేక, చేసిన అప్పులు ఎలా తీర్చాలన్న బెంగతో శుక్రవారం రాత్రి ఇంటో దూలానికి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వెంకటేశ్ తండ్రి రంగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీశ్ తెలిపారు.

వర్షానికి కూలిన ఇల్లు

కొడిమ్యాల, ఆగస్టు 24: మండల కేంద్రంలో చొక్కాల హన్మంతు ఇల్లు రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి తడిసి కూలింది. ఆర్ఐ కరుణాకర్ ఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB.No. 39 of 2023
Between:-
M/s.Margadarsi Chit Fund Private Limited Karimnagar Branch ...Disputant
AND
Neelam Jyothi & Others ...Opponents
NOTICE
To,
Opponent No.5. Birelli Srinivas, S/o.Veeraiah, H.No.3-178, Main Road, Velgatoor, Dist: Jagtial. Prop: Venkataramana Kiranam & Gen. Stores, Velgatoor, Dist:Jagtial.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above dispute is posted on **25 SEP 2024** for your appearance. On that day you have to appear in person at 11:00 A.M. before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB.No. 31 of 2023
Between:-
M/s.Margadarsi Chit Fund Private Limited Karimnagar Branch ...Disputant
AND
Satla Viresh Chandra & Others ...Opponents
NOTICE
To,
Opponent No.3. Kondra Ravinder, S/o.Bhadraiah, S.G.T., M.P.P.S., Paidimadugu, Mdl: Korutla, Dist:Jagtial.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above dispute is posted on **25 SEP 2024** for your appearance. On that day you have to appear in person at 11:00 A.M. before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB.No. 36 of 2023
Between:-
M/s.Margadarsi Chit Fund Private Limited Karimnagar Branch ...Disputant
AND
S.Srinivas & Others ...Opponents
NOTICE
To,
Opponent No.1. Singu Srinivas, S/o.Venkaiah, H.No.3-31/1, Vill:Rayapatnam, Mdl: Dharmapuri, Dist:Jagtial. Prop:Srinivas Garments & Tailoring Works, Rayapatnam, Mdl: Dharmapuri, Dist:Jagtial.
Opponent No.3. Rapaka Prashanth, S/o.Komuraiah, H.No.3-49, Kotilingala, Mdl:Velgatoor,Dist:Jagtial. Prop:Vamshi Poultry Farm, Velgatoor, Dist:Jagtial.
Opponent No.5. Ananthula Vijayalaxmi, W/o. Gangadhar, Multi Health Asst.(F), PHC., Raikal, Dist:Jagtial.H.No.27-54/2, Bheemannawada, Raikal, Dist:Jagtial.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above dispute is posted on **25 SEP 2024** for your appearance. On that day you have to appear in person at 11:00 A.M. before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB.No. 42 of 2023
Between:-
M/s.Margadarsi Chit Fund Private Limited Karimnagar Branch ...Disputant
AND
Gaddala Venu & Others ...Opponents
NOTICE
To,
Opponent No.3. Santhapuri Santhosh Kumar, S/o.Raghava Rao, Q.No.B-184, Dharoor Camp Jagtial.
Opponent No.5. Marepally Rajeshwar Rao, S/o.Bhagavan Rao, Q.No.B-185, Dharoor Camp, Jagtial.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above dispute is posted on **25 SEP 2024** for your appearance. On that day you have to appear in person at 11:00 A.M. before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

భారీ వర్షానికి పడిన చెట్లు

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 24: ఇబ్రహీంపట్నం నుంచి కోజన్‌కొత్తూర్, ఎర్రదండి మార్గమధ్యలో శనివారం సాయంత్రం కురిసిన భారీ వర్షం, గాలి దుమారంతో రోడ్లపై చెట్లు విరిగి పడ్డాయి. దీంతో పలు గ్రామాలకు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇబ్రహీంపట్నం నుంచి బస్సులో వెళ్తున్న విద్యార్థులు మార్గమధ్యలో విరిగిన చెట్లను డ్రైవర్‌తో సహ సుమారు గంట పాటు శ్రమించి తొలగించారు. వర్షం సైతం లెక్కచేయకుండా విరిగిన చెట్లను తొలగించిన విద్యార్థులతో పాటు వాహనదారులను ఆయా గ్రామాల ప్రజలు అభినందించారు.

కోరుట్ల, ఆగస్టు 24: పట్టణంలోని ఇందిరా రోడ్డులో శనివారం రాత్రి భారీ వృక్షం నెలకొరిగింది. ఆసమయంలో రహదారిపై ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి చెట్టు కుంగి పక్కనే ఉన్న విద్యుత్ స్తంభంపై పడడంతో విరిగి తీగలు తెగిపడ్డాయి. దీంతో కాలనీలో రెండు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. స్పందించిన విద్యుత్ అధికారులు అక్కడికి చేరుకుని కరెంట్ సరఫరాను పునరుద్ధరించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

CHANGE OF NAME & DATE OF BIRTH
I, T. AJAY S/o. RAMSINGH R/o. 3-1-36, Auto Nagar, Sircilla, TG, I have changed my Name from T. AJAY S/o. RAM SINGH To TAKUR AJAY SINGH S/o. TAKUR RAM SINGH. And my Date of Birth as per SSC Records 06-01-1988, I have changed my Date of Birth from 06-01-1988 to 20-01-1987 As per my Aadhar Card & Pan Card.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

విప్, ఎమ్మెల్సీకి వినతి

జగిత్యాల, ఆగస్టు 24: తమ సమస్యలను పరిష్కరించాలని కాంట్రాక్ట్, పార్ట్ టైం లెక్చరర్లు శనివారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జీవన్ రెడ్డి మాట్లాడుతూ, మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లాలో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్లు, తదితరులు పాల్గొన్నారు.

పొలాస విద్యార్థుల క్షేత్ర పర్యటన

జగిత్యాల టౌన్/రాయికల్, ఆగస్టు 24: పొలాస ప్రాంతీయ వ్యవసాయ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థులు శనివారం రాయికల్ మండలం అల్లీపూర్‌లో పంటలను పరిశీలించారు. పంటల సాగు విధానం, పెట్టుబడికి అయ్యే ఖర్చు, చీడపీడల నివారణ చర్యల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. అలాగే, అల్లీపూర్ రైతు ఉత్పాదక సంస్థలో వయ్యారి భామ కలుపు మొక్కతో జరిగే నష్టాల గురించి శాస్త్రవేత్తలు రజినీదేవి, రవి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో అగ్రిహబ్ రూరల్ కో-ఆర్డినేటర్ రంజిత్‌కుమార్, ఎఫ్‌పీవో చైర్మన్ శంకర్, డైరెక్టర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

దుబ్బ రాజన్న ఆలయంలో భక్తుల పూజలు

సారంగాపూర్, ఆగస్టు 24: పెంబట్లలోని దుబ్బరాజేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. శ్రావణ శనివారం సందర్భంగా భక్తులు దుబ్బ రాజేశ్వర స్వామి, శ్రీవేంకటేశ్వర, ఆంజనేయస్వామి, రామాలయాల్లో స్వామి వారలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. అలాగే, రేచపల్లిలోని జగన్నాథ స్వామి, సారంగాపూర్‌లోని సీతారామచంద్ర స్వామి, బీర్‌పూర్‌లోని లక్ష్మీనరసింహ స్వామి, తుంగూర్‌లోని వేణుగోపాల స్వామి, కొల్వాయిలోని రామాలయాల్లో భక్తులు స్వామి వారలను దర్శించుకొని మొక్కలు చెల్లించుకున్నారు.

విజృంభిస్తున్న జ్వరాలు

సారంగాపూర్, ఆగస్టు 24: సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో జ్వరాలు విజృంభిస్తున్నాయి. ఇప్పటి వరకు రెండు మండలాల్లో ఏడు డెంగ్యూ కేసులు నమోదైనట్లు మండల వైద్యాధికారి శివకుమారి తెలిపారు. పెంబట్ల గ్రామంలో నాలుగు డెంగ్యూ కేసులు నమోదు కాగా, జ్వరంతో బాధపడుతున్న 78 మంది రక్త నమూనాలు సేకరించి పరీక్ష చేసి మందులు అందజేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు ఇంటితో పాటు పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు.

ఓటరు సర్వే పకడ్బందీగా చేపట్టాలి

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 24: మండలంలో ఓటరు సర్వేను పకడ్బందీగా చేపట్టాలని తహసీల్దార్ ప్రసాద్ బీఎల్‌వోలకు సూచించారు. మండల కేంద్రంలో శనివారం బీఎల్‌వోలు చేపట్టిన డోర్ టూ డోర్ ఓటరు సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, ఓటరు సర్వేలో ఎలాంటి తప్పులు దొర్లకుండా చేయాలన్నారు. సర్వే వచ్చే నెల 5 వరకు కొనసాగుతుందని, సర్వేలో కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్లను తొలగించడం, ఓటరు జాబితాలో పేరు, తండ్రి పేరు, జెండర్, పుట్టిన తేదీ, ఫొటో, ఇంటి నంబర్ సవరణ చేయడం జరుగుతుందన్నారు. ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట ఆర్ఐ గంగాధర్, బీఎల్‌వోలు తదితరులున్నారు.

రైతులందరికీ రుణమాఫీ అయ్యేలా చర్యలు

మల్లాపూర్, ఆగస్టు 24: రైతులందరికీ రుణమాఫీ అయ్యేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల్లో సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ. 2 లక్షలు రుణమాఫీ చేస్తారని, పలు కారణాలతో మాఫీ కాని వారు ఆందోళన చెందవద్దన్నారు. సమావేశంలో నాయకులు రాజన్న, శ్రీనివాస్‌రెడ్డి, నారాయణరెడ్డి, రాజిరెడ్డి, మల్లయ్య, రాఘవులు, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందన

మేడిపల్లి, ఆగస్టు 24: భీమారం మండలం లింగంపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివి బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన ఎల్లాల లతను శనివారం ప్రధానోపాధ్యాయుడు ప్రకాశ్, ఉపాధ్యాయ బృందం అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటరమణ, సురేశ్, సతీశ్, గంగాధర్, శేఖర్, జ్యోతి, నాజర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

వృద్ధుల ఫిర్యాదులపై విచారణ

జగిత్యాల ఆగస్టు 24: తమను నిరాదరిస్తున్న కుమారులపై వయోవృద్ధుల సంరక్షణ చట్టం కింద చర్యలు తీసుకోవాలని ఆర్డీవో మధుసూదన్‌కు వివిధ గ్రామాల వృద్ధులు ఫిర్యాదు చేశారు. ఆర్డీవో ఆదేశాల మేరకు శనివారం ఆర్డీవో కార్యాలయంలో ఏవో తఫాజుల్ హుస్సేన్ ఫిర్యాదుదారుల కుటుంబసభ్యులను పిలిపించి విచారించారు. కార్యక్రమంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, ఎఫ్ఆర్వో కొండయ్య, సెక్షన్ సహాయకురాలు పద్మజ పాల్గొన్నారు.

బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌కు విద్యార్థి ఎంపిక

జగిత్యాల, ఆగస్టు 24: మహబూబ్‌నగర్‌లో ఈనెల 25 26వ తేదీల్లో జరిగే రాష్ట్ర స్థాయి యూత్ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌కు జగిత్యాలలోని జ్యోతి హైస్కూల్ విద్యార్థి టీ సంజన ఎంపికైంది. సంజనను పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హరిచరణ్ రావు, శ్రీధర్ రావు, రజితారావు, మౌనికారావు, అజితారావు, ఉపాధ్యాయులు అభినందించారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

కోరుట్ల రూరల్, ఆగస్టు 24 : మండలంలోని ఏకీన్‌పూర్, సంగెం, నాగులపేట, మాదాపూర్, పైడిమడుగు, కల్లూరు గ్రామాల నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 22 ట్రాక్టర్లను పట్టుకొని తహసీల్ కార్యాలయానికి తరలించినట్లు తహసీల్దార్ కిషన్ తెలిపారు. రెవెన్యూ అధికారులపై దురుసుగా ప్రవర్తించిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

జాతీయ అంతరిక్ష దినోత్సవం

కోరుట్ల, ఆగస్టు 24: పట్టణంలోని కల్లూరు రోడ్డు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు చంద్రయాన్ -3, ఆర్యభట్ట, స్కైలాబ్, టెలిస్కోప్, బాటిల్ రాకెట్, ప్యారచూట్ వంటి వాటిని అందుబాటులో ఉన్న వస్తువులతో తయారు చేసి ప్రదర్శించారు. ఇక్కడ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణమోహన్‌రావు, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, నాగరాజు, లక్ష్మి, తదితరులున్నారు.

ఎమ్మెల్యేను కలిసిన డీఎఫ్‌వో

జగిత్యాల టౌన్, ఆగస్టు 24:జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా అటవీ శాఖ అధికారి రవిప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్‌వో పద్మరావు, అధికారులు పాల్గొన్నారు.

కంటి శస్త్ర చికిత్సలు చేసిన ఎమ్మెల్యే

జగిత్యాల, ఆగస్టు 24: జిల్లా కేంద్రంలోని పావని కంటి దవాఖానలో ఆపి, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నియోజకవర్గానికి చెందిన 10 మందికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేశారు. అలాగే, ఉచితంగా మందులు, కళ్లద్దాలు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ విజయ్, దవాఖాన సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఎల్వో విధుల నుంచి మినహాయించాలి

జగిత్యాల, ఆగస్టు 24: బీఎల్వో విధుల నుంచి పంచాయతీ కార్యదర్శులను మినహాయించాలని కలెక్టర్ సత్యప్రసాద్‌కు శనివారం జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఐక్యవేదిక సభ్యులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అంబేద్కర్ సంఘం నాయకుడి మృతికి నివాళి

మల్యాల, ఆగస్టు 24: మండల కేంద్రానికి చెందిన అంబేద్కర్ సంఘం నాయకుడు మల్యాల దేవయ్య శనివారం మృతి చెందాడు. దేవయ్య మృతదేహాన్ని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సందర్శించి, నివాళులర్పించారు. దేవయ్య కుటుంబానికి పార్టీ పరంగా అండగా ఉంటామని తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు బద్ధం తిరుపతిరెడ్డి, మహ్మద్ అజహరొద్దీన్, జనగం శేఖర్, జనగం శ్రీనివాస్, గడ్డం రాజేశం తదితరులున్నారు.

లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యుల నిరసన

కోరుట్ల, ఆగస్టు 24: పట్టణంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు శనివారం సంఘ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. వానకాలం, యాసంగిలో వడ్లను రైస్‌మిల్లులకు తరలించేందుకు మిల్లర్లు తమ సొంత వాహనాలు వినియోగించుకుంటూ తమ ఉపాధిని దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. ఇతర ప్రాంతాల నుంచి లారీలను తీసుకువచ్చి తమ సొంత వాహనాలుగా చెబుతున్నారని పేర్కొన్నారు. అధికారులు స్పందించి తమకు ఉపాధి కల్పించాలని కోరారు. ఇక్కడ అసోసియేషన్ అధ్యక్షుడు అన్వర్, భూమన్న, లచ్చన్న, నర్సింలు, చాంద్, జానీ తదితరులున్నారు.

హైడ్రా చట్టాన్ని అమలు చేయాలి

కోరుట్ల, ఆగస్టు 24: రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా చట్టాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పేట భాస్కర్ కోరారు. పట్టణంలోని సీ ప్రభాకర్ గ్రంథాలయ ఆవరణలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. హైడ్రా చట్టం కోరుట్లలో కూడా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో కోరుట్ల డెవలప్‌మెంట్ ఫోరం అధ్యక్షుడు చెన్న విశ్వనాథం, నాయకులు ఇట్యాల రాజేందర్, సుతారి రాములు, భూమయ్య, శనిగరపు రాజేశ్, జాగర్ల రాజయ్య, బింగి లక్ష్మీకాంతం, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలను కూల్చివేయాలి

కోరుట్ల, ఆగస్టు 24: పట్టణంలో చెరువులు, కుంటలను ఆక్రమించి ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన కట్టడాలను తొలగించాలని కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కటుకం చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. పట్టణంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

కోరుట్ల మార్కెట్ కమిటీ అధ్యక్షుడిగా అంజిరెడ్డి

కోరుట్ల రూరల్, ఆగస్టు 24: కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడిగా అయిలాపూర్ గ్రామానికి చెందిన పన్నాల అంజిరెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉపాధ్యక్షుడిగా పుల్లారి వెంకటేశ్, కార్యవర్గ సభ్యులుగా పల్లపు రాజు, దొడ బాపురెడ్డి, బొల్లె నర్సయ్య, పడాల కవిత, పోతుగంటి వెంకగౌడ్, జక్కుల రాజం, ఏనుగు బల్వంతారెడ్డి, శ్రీరాముల అమరేందర్, జగన్నాథ లక్ష్మణ్, మహ్మద్ అయ్యూబ్, అల్లాడి శ్రీనివాస్, అబ్దుల్ వాజీద్‌తో పాటు అయిలాపూర్ ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడు చింతకుంట సాయిరెడ్డి, మార్కెటింగ్ అధికారి ప్రకాశ్, ఏడీఏ లావణ్య, కోరుట్ల మున్